



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 6 జనవరి 2025 | పేజీలు 8

# విద్యానిధికి విరాళాల వెల్లువ

## ▸▸ ముందుకు వస్తున్న దాతలు
## ▸▸ రూ. 3 లక్షల పైచిలుకు జమ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు చదువు భారం కారాదనే ఉద్దేశ్యంతో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన విద్యానిధికి అనూహ్య స్పందన లభిస్తుంది. ఇప్పటికే జిల్లా లైబ్రరీ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి ఎమ్మెల్యే జన్మదినం రోజు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం మరి కొంతమంది దాతలు ముందుకు రావడంతో ఈ ఒక్కరోజే రూ॥ 3 లక్షల పైచిలుకు విద్యానిధికి జమ అయ్యాయి. జిల్లా కేంద్రంలో ప్రముఖ విద్యాసంస్థ రిషి విద్యాలయాలు డైరక్టెర్లు పూజిత మోహన్‌రెడ్డి, చంద్రకళ, శుశాంత్ కృష్ణ లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు రూ॥ 2 లక్షల చెక్కును అందించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు చలువగారి శ్రీనివాస్ రాజు తన వంతు సహాయంగా విద్యానిధికి రూ॥ 50 వేలు అందించారు. అదేవిధంగా లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సుందరీకరణ కమిటీ అధ్యక్షుడు పోల శ్రీనివాస్ రూ॥ 51 వేలు చెక్కును అందించారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ కారులు దోమ పరమేశ్వర్ రూ॥ 11,111 అందించారు. విద్యార్థుల చదువుకు ఉపయోగపడే విద్యానిధికి విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేసే గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని విజన్ గార్డెన్ లో గ్రామీణ వైద్యుల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి మీ సమస్యలను తీసుకువెళ్లి న్యాయం చేస్తానని, అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామీణ వైద్యులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. దేవరకద్ర లో పనిచేస్తున్న ఆర్ ఎం పి డాక్టర్ సర్దార్ కూతురు కు నారాయణ పేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీట్ రావడంతో అమ్మాయిని ఎమ్మెల్యే ప్రశంసించి, ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ప్రవీణ్ కుమార్,సాన్వి హాస్పిటల్ డాక్టర్ వాసు చైతన్య, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సురేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించాలి

### -జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, అవమానాలు ఎదురైన చిత్తశుద్ధితో సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ గారు అన్నారు.ఆదివారం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫీ సూచనల మేరకు జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో బాలల హక్కు లు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాలు వంటి అంశాలపై పలు సూచ నలు, సలహాలు ఇచ్చారు. స్నేహపూర్వకమైన బాలల న్యాయ సేవల పథకం–2024 ప్రకారం బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అంద రిపై ఉందన్నారు. అనంతరం న్యాయమూర్తిరాలు నారాయణపేట జిల్లాలో ఏర్పాటు అయినటువంటి చైల్డ్ ఫ్రెండ్లీ స్కీం న్యాయ సేవలు విభాగం యొక్క బాధ్యతలను, 2025 సంవత్సరం మొత్తం చేపట్టాల్సిన కార్యక్రమాల పట్టికను ఆ విభాగం ద్వారా ప్యానెల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్స్ కీ ఎలాంటి పనులు చేయాలి, గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చాలి, ఎవరెవరితో అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చాలి అదేవిధంగా వివిధ సంస్థలతో ఏ విధంగా సహకా రం తీసుకోనీ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో కమ్యూనిటీ మొబైలిజషన్ ఆఫీసర్, రాజేంద్ర కుమార్ మాట్లాడుతూవిద్యాహక్కు చట్టం 2009 భారత రాజ్యాంగంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉందన్నారు. కేంద్రం, రాష్ట్రాలు రెండూ ఈ చట్టంలో సవరణలు చేయవచ్చు. చట్టం అమలు కోసం కేంద్రం, రాష్ట్ర, స్థానిక సంస్థలకు నిర్దిష్ట బాధ్యతలను నిర్దేశిస్తుందన్నారు. ఈ బిల్లును 2 జూలై 2009న మంత్రివర్గం ఆమోదిం చిందన్నారు. రాజ్యసభ 20 జూలై 2009న బిల్లును ఆమోదించింది. లోక్‌సభ 4 ఆగస్టు 2009న ఆమోదిం చిందనీ తెలిపారు. 26 ఆగస్ట్ 2009న రాష్ట్రపతి ఆమోదం పొంది, చట్టంగా నోటిఫై చేయ బడిందన్నారు. ప్రస్తుతం భారతదేశంలోని రాష్ట్రాలు విద్యలో ఈ చట్టా న్ని అమలు చేస్తున్నాయి.

మిగతా 2లో

## మైసమ్మ దర్శించుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలలో భాగంగా3వ,రోజైన నిన్న ఆదివారం మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి అమ్మవారిని చాముండేశ్వరి దేవి రూపంలో దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి,ఆలయ పాలక మండలి సభ్యులు,మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడేమోని నరసింహులు,మాజీ జెడ్పీటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అనంతయ్య,మాజీ ఎంపీపీ కర్రోల్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్,రుద్రారం కృష్ణయ్య గౌడ్,కాకర్ల పహాడ్ గ్రామ పెద్దలు బక్క బాలయ్య,మాధవులు తదితరులు పాల్గొన్నారు.

## సంవిధాన్ జిందాబాద్ కార్యక్రమానికి తరలిన మైనార్టీ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని కులీ కుతుబ్ షా మైదానంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'సంవిధాన్ జిందాబాద్' బహిరంగసభ కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి పార్టీ మైనార్టీ నాయకులు తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాల్లో వందలాదిమంది మైనార్టీ నాయకులు కార్యక్రమానికి వెళ్లారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్అలీ, మైనార్టీ విభాగం అసెంబ్లీ చైర్మన్ ఫకృద్దీన్ ఖురేషి, నాయకులు అక్బర్, ఫహీం, అశ్వాక్ పాల్గొన్నారు.

## బాలమణికి సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డు




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల చెందిన ఉమెన్ ఉమెన్ డెవలప్మెంట్ అసోసియేషన్ నిర్వాహరాలు జిల్లా బాలమణికి సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు , సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో హెూప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దైద వెంకన్న అనిత జల్ల బాలమణిని సత్కరించి అవార్డు అందజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఆదివారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జానంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎం డి ఉమర్ కూతురి వివాహానికి పెబ్బేరు పట్టణ పరిధిలో వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వరదలను మండల కాంగ్రెస్ బీరం రాజశేఖర్ రెడ్డి,జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్టూరి విజయకూర్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేఘనాథన్ గౌడ్, జగతి రెడ్డి, చిన్న కురుమన్న యాదవ్, ఆంజనేయులు యాదవ్ , మహేష్ మరియు మొగులయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించాలి

## -జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు, విధులు, వివిధ భాగస్వామ్య పక్షాల బాధ్యతలు విధులు కమిటీ మెంబర్స్ కి తెలియజేశారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ కే లక్ష్మీపతి గౌడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, కమిటీ మెంబర్స్ రఘువీర్ యాదవ్, పి ఎల్ విస్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ చట్టపరమైన పాలసీ పరమైనటువంటి ఫ్రేమ వర్క్ లో భాగంగా ఈరోజు రాజ్యాంగపరమైన నిబంధనలో రాజ్యాంగం లో పిల్లల కోసం పొందుపరి చినటువంటి ఆర్టికల్స్ ని, చట్టబద్ధ నిబంధనలో బాల్యవివాహాల నిషేధ చట్టం-2006 , చట్టంలో పొందుపరచినటువంటి బాల్యవివాహాల నిరోధక అధికారులకు సంబంధిం చినటువంటి సమాచారం శిక్షణ కార్యక్రమంలో చెప్పడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టము-1986 గురించి వివరించారు. పాలసీ ఫ్రేమ్ వర్క్ లో భాగంగా నేషనల్ పాలసీ ఫర్ చిల్డ్రన్-2013, మిషన్ వాత్సల్య స్కీం -2022 గురించి చెప్పడం జరిగింది. న్యాయ సలహా మండలికి, ఏదైనా నేరంలో సాక్ష్యంగా ఉన్న బాలలకు మరియు తల్లిదండ్రులు జైలు శిక్ష అనుభవిస్తున్నటువంటి వారి పిల్లలకు జిల్లా న్యాయ సేవ విభాగం ఏ విధంగా వారికి న్యాయ సేవలు అందించాలో తెలియజేశారు. ఉచిత న్యాయ సేవ విభాగ సభ్యు లైనటువంటి పారా లీగల్ వాలంటరీస్, ప్యానల్ లాయర్స్ అందరికీ కూడా పిల్లలతో ముఖాముఖి చర్చించేటప్పుడు పాటించా ల్సినటువంటి నియమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తురాలు, కమ్యూనిటీ మొబైలిజషన్ ఆఫీసర్, రాజేందర్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ కే లక్ష్మీపతి గౌడ్ మరియు న్ నాగేశ్వరి, కమిటీ మెంబర్స్ ప్యానల్ అడ్వకేట్లు పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటతో కలిపి రైతు భరోసాను రైతు ఖాతాల్లో జమ చేయాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్




**పాలమూరు మేజర్ న్యూస్:** వానకాలం పంటతో కలిపి రైతు భరోసా 15 వేల రూపాయలను రైతు ఖాతాల్లో జమ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఏటా ఎకరాకు 15000 /- రైతు భరోసా చెల్లిస్తామని, రాష్ట్ర క్యాబినెట్ రూ 12 వేలు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమన్నారు. కనీస మద్దతు ధర లేక రైతులు అప్పుల తో ఆత్మహత్యల బారిన పడుతున్నట్లు స్వామినాథన్ కమిషన్ గుర్తించిందని, పాలకులు రైతన్న ఆత్మహత్యలు నివారించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కిల్లె గోపాల్, పద్మ, జిల్లా కమిటీ సభ్యులు, దీప్లా నాయక్, చంద్రకాంత్,.లక్ష్మయ్య, జూలపల్లి నర్సింలు, ప్రశాంతు, జగన్, వేణు, కడియాల మోహన్ పాల్గొన్నారు.

# మహిళలను అణిచివేసే సంస్కృతి నశించాలి

## - ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్బాస్




**పాలమూరు మేజర్ న్యూస్:** రోజురోజుకు మహిళలను అణిచి వేసే సంస్కృతి పెరుగుతుందని, అది పూర్తిగా నశించాలని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్బాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఐద్వా, టిపిఎస్ కె, కెవిపి యస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలె 194 వ జయంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భూస్వామ్య సంస్కృతి వల్ల సమాజంలో ఆడపిల్లను చంపే దుర్మార్గాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి విషయాలు ప్రచారం చేయాల్సిన సినిమా రంగాల్లోనూ మహిళల పై హింస,అత్యాచారం కొనసాగ దంబాధాకరమన్నారు. ప్రతి నిమిషానికి మహిళల పైన అత్యాచారం, హత్యలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు.దళితుల పైన దాడులు హత్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్ ద్వారా డబ్బు ఎలా సంపాదించాలనే అంశాన్ని పుష్ప చిత్రంలో చూపించడం సమాజానికి తప్పుడు సంకేతం ఇవ్వడం లాంటిదేనన్నారు. సంస్కృతిలో మార్పు రావాలని, అందుకు అభ్యుదయ కవులు, కళాకారులు రచయితలు, అభ్యుదయ సంఘాలు కృషి చేయాలని కోరారు. టీపీఎస్కే జిల్లా కన్వీనర్ వి కురుమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వి.పద్మ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ .వెంకటేశ్వర్లు గజిటెడ్ హెడ్మాస్టర్ బాసిత్,రిటైర్డ్ టీచర్ రజాక్, పి. కురుమయ్య పాల్గొన్నారు.

# కృష్ణానది జలంతో బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కురుమ కులస్తులు తమ కులదైవమైన బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆదివారం కురుమ కులస్తులు ఎద్దుల బండ్లతో కృష్ణానది కి వెళ్లి పవిత్రమైన కృష్ణానది జలమును తెచ్చి పట్టణంలో పురవీధుల గుండా కురుమలు డోల్లతో ఊరేగింపు చేశారు. బీరప్ప స్వామి పల్లకి సేవ చేస్తూ తమ ఇష్ట దైవం ను కొలుస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. పట్టణంలోని రామ్ నగర్ లో వెలసిన బీరప్ప ఆలయం వరకు ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయంలో బీరప్ప స్వామికి కృష్ణానది జలంతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు విమలన్న, నరసింహులు, బీరప్ప, నాగరాజు, గోపి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం పట్ల హర్షం.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు ఉత్తమ పార్లమెంటీరియన్, కేంద్ర మాజీ మంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు పేరు పెట్టడానికి సహకరించిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో ఆదివారం సూదిని జైపాల్ రెడ్డి సోదరుడు సూదిని మనోహర్ రెడ్డి, తాండ్ర కాయితి సాయి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాదులో పొలైట్ హై స్కూల్ విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర సందర్శన








**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలం పోలైట్ స్కూల్ విద్యార్థులు హైదరాబాదులోని ప్రసిద్ధిగాంచిన స్థలాలు నూతన సచివాలయము, అంబేద్కర్ విగ్రహము, గోల్కొండ కోట , లలితాంబికా టెంపుల్, హుస్సేన్ సాగర్ లను సందర్శించడం జరిగింది. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు గోల్కొండ కోట యొక్క నిర్మాణము, కోట యొక్క విశిష్టత గురించి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా నూతన సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం విశిష్టతను తెలుసుకున్నారు. లలితాంబిక టెంపుల్ సందర్శనలో అక్కడ ఉన్న శిల్పఖండాలను పరిశీలించడం మరియు పురాతన కాలంలో ఆలయంలో కొలను నిర్మించి ఉండటం యొక్క విశిష్టతను తెలుసుకోవడం జరిగింది. ఈ విజ్ఞాన యాత్రలో విద్యార్థులు అనేక విషయాలు నేర్చుకోవడం జరిగింది. అని పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు. తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి జిల్లా కార్యాలయం ముట్టడి



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నేడు బిజెపి కార్యాలయాన్ని ముట్టడి చేయనున్నామని మాలల జేఏసీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ పంచమి గోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్ ఆవరణలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నుఅవహేళన చేస్తూ మాట్లాడటం సరైంది కాదు అన్నారు. హోమ్ శాఖ మంత్రి వ్యా ఖ్యలను తీవ్రంగా ఖండిస్తునామన్నారు. రాత్రి పగలు కష్టపడి, ఎన్నో దేశాలు తిరిగి రాజ్యాంగం రూపొందించిన మహానుభావుడు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాహించేది లేదని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేయడం దుర్మార్గం అన్నారు. మతతత్వ పార్టీ బిజెపి అగ్రనాయకత్వం ప్రధానమంత్రి మోడీ అమిత్ షాను ఖండించకపోవడం మరో అవమానకరమని ఆక్షేపించారు. అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం జరిగే బిజెపి కార్యాలయాల ముట్టడిని విజవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాలల జేఏసీ కో-ఆర్డినేటర్ కానుగడ్డ యాదయ్య, అలాగే మాలల జేఏసీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్లు చెన్నయ్య, డబ్బా రాములు మంత్రి చెన్నకేశవులు, మిట్టమీది బాలరాజు, గోకం చేన్నయ్య,ధర్పల్లి రాజు, సాతర్ల శివకుమార్, కొండన్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనతో దగా చేస్తుంది.

- రైతు భరోసాతో రైతుకు నిరాశ
- అడ్డగోల హామీలతో రైతన్నలను,ప్రజలను ఆగం చేసిన కాంగ్రెస్ సర్కార్
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో దగా చేస్తుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని పత్రిక సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సావు కబురు సల్లగా చెప్పినట్లు మా ఆర్థిక పరిస్థితి బాగాలేదని అర్థం చేసుకోండి అని శనివారం సచివాలయంలో జరిగిన ప్రెస్ మీట్ సమావేశంలో సీఎం మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆరుగ్యారెంటీలు అమలు అంటూ కనబడిన ప్రతి గుడి మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ , ఓడ దాటేదాకా ఓడ మల్లన్న ఒడ్డుకెక్కినంక బోడి మల్లన్న అన్నట్లు పాలన సాగిస్తూ, సంవత్సర కాలం పూర్తయిన ఏ ఒక్క హామీకి నోచుకోలేదని విమర్శించారు. రెండు సీజన్ల రైతు పెట్టుబడి సహాయం ఎగ్గొట్టి, రైతు భరోసా ఎకర చొప్పున ఏడాదికి రూ 15 వేలు ఇస్తామన హామీ ఆదమరచి, ఇప్పుడు రైతు భరోసా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తామనడం రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. 6 గ్యారంటీలకు వారంటీ లేక రుణమాఫీ పూర్తి స్థాయిలో చేసింది లేదు, పెన్షన్ పెంచింది లేదు, మహిళలకు రూ 2 వెల 5 వందలు భృతి ఇచ్చింది లేదు, రూ. 500 గ్యాస్ సిలిండర్ ఇచ్చింది లేదని సంపూర్ణంగా ఒక్క హామీ కూడా అమలకు నోచుకోకుండా ప్రజాపాలనంటూ దివాలా దిశగా కాంగ్రెస్ సర్కార్ పాలన సాగిస్తుందన్నారు. ప్రజలను,రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు పుట్టగతులు ఉండవని , ఆరోపించారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి రైతన్నలకు సీఎం క్షమాపణ చెప్పి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర ,నారాయణ బట్, డీకే కిష్టప్ప , మాజీ ఎంపిటిసి కొంకల్ వెంకటేష్, శంకరప్ప, శంకరయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వీక్షణ ఎడిటర్ వేణుగోపాల్ ను బెదిరించిన మూ కలపై చర్య తీసుకోవాలి : సిఐటియు

**పాలమూరు మేజర్ న్యూస్ :** వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, కవయిత్రి మెర్సీ మార్గరేట్లపై బెదిరింపులకు పాల్పడ్డ ఆర్ఎస్ఎస్ మూకలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఎగ్జిబిషన్లో విభిన్న ఆలోచనలు, వారికి నచ్చిన పద్ధతుల్లో వ్యక్తీకరించిన పుస్తకాలను అమ్మకానికి పెట్టారని, అందులో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత ప్రచార పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. ఆయా భావాల్లోని అశాస్త్రీయతను వ్యతిరేకించే పుస్తకాలు, అభ్యుదయవాద సాహిత్య పిల్లల పుస్తకాలు, ఆంగ్లం నేర్చుకోవడానికి కావలసిన పుస్తకాలను ప్రదర్శించారని ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో భావ వ్యక్తీకరణ, స్వేచ్ఛ కు , రాజ్యాంగంలో హక్కు కల్పించబడిందని తెలిపారు.హిందూ మత వ్యతిరేక పుస్తకాలను వీక్షణం స్టాల్స్ లలో అమ్ముతున్నారనే నెపంతో వేణుగోపాల్ ను ఆర్ఎస్ మూకలు బెదిరించి,దాడి చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు . ఉచ్చల జలదితరంగా పుస్తక రచయిత్రి మెర్సీ మార్గరెట్ పై కూడా సోషల్ మీడియా, యూట్యూబ్ లలో అత్యంత జుగుప్సాకరంగా ఆర్ఎస్ఎస్ మూకలు దాడి దాడి చేయడం, వారిద్దరినీ హత్య చేస్తామంటూ బెదిరించడం సరైంది కాదన్నారు. ప్రగతి శీల భావాలతో సమాజంలో చైతన్యం తీసుకురావడానికి కవులు, కళాకారులు ప్రచారం చేసుకునే హక్కు ఉందని, భావాలను నిర్మూలించాలని రచయితలను కవులను భయపెట్టే విధానాలు ఆర్ఎస్ఎస్ మూకలు మానుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇలాంటి మూకల పై చర్యలు తీసుకుని ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని ప్రకటనలు డిమాండ్ చేశారు.

## వనపర్తి వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన టెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం వనపర్తి పట్టణం లో వ్యవసాయ మార్కెట్ ను వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పంట దిగుమతులు ఎగుమతుల గురించి చర్చించారు. రైతులకు గిట్టుబాటు ధర అందుతుంద అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్లో రైతులకు గిట్టుబాటు ధర ఆశించినట్లుగా అందట్లేదని రైతుల తెలుపుతున్నారు. రైతుల గిట్టుబాటు ధర ఎందుకు రావట్లేదని మార్కెట్ సెక్రెటరీ సరోజ ను మార్కెట్ యార్డ్ చైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మార్కెట్లో చాటా దారులు రైతులను ఇబ్బందులను గురిచేస్తున్నట్లు తెలుస్తుందనీ రైతుల చే అనుమతి లేకుండా అధిక మొత్తం లో వేరుశనగ తీసుకు%శీ%టున్నారని గిట్టుబాటు ధర లేక రైతులు బాధ పడుతుంటే చాటాదారులు ఇష్ట రీతిగా వేరుశనగ తీసుకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తెలిపారు. సుమారు ఒక రైతు నుంచి 30 కిలోలు చాటాదారులు తీసి పెడితే తిరిగి కాంటాను చేపించి రైతుకు అందే విధంగా 2040 రూపాయలు రైతుకు లబ్ధిచెందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఇంత పెద్ద స్థాయిలో చాటాదారులు రైతులను ఇబ్బంది పెడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతు పండించే ప్రతి ధాన్యం రైతుకే చెందే విధంగా చేయాలని కోరారు. వనపర్తి నియోజకవర్గానికి వ్యవసాయంలో మంచి పేరుగాంచిందని ఆ పేరును అలాగే ఉండే విధంగా అందరు సహకరించాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధుల మీద నమ్మకం తోటి వనపర్తి పట్టణ మార్కెట్ యార్డ్ కి రైతులు వస్తున్నారని ఆ నమ్మకాన్ని అలాగే పెంపొందించుకోవాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆదర్శ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న మిత్రులందరు కలిసి ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజు లక్ష్మీ గార్డెన్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. అప్పటి మధుర స్మృతులను నెమరువేసుకుని చాలా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర చారి, సత్యనారాయణ, శశిధర్,సుదర్శన్,జనార్ధన్, వేంకటేశ్వర్ రెడ్డి, సక్సేనా, శశికళ, శ్రీలత, రాజు, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్ మరియు పూర్వ విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

## సైనిక స్కూల్ లో విద్యార్థి విజయం



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి పాలమూరు జిల్లా లోని మద్దూరు మండలం లోని చెన్వెర్ గ్రామానికి చెందిన జెట్రీమ్ సొంభూపల్ రెడ్డి శ్రీదేవి ల మొదటి కుమారుడు ఒకటవ తరగతి నుండి 5 వ తరగతి వరకు పాలమూరు కేంద్రంలో చదవడం జరిగింది నేడు తమిళనాడులో రాష్ట్రంలో అమరావతినగర్ సైనిక పాఠశాలలో 7 వాతరగతి చదువుతున్నట్లు విద్యార్థి జెట్రెం శ్రీ పాల్ రెడ్డి తెలిపారు సైనిక పాఠశాలలో చదివి దేశంలో కోసం సేవ చేస్తూ నా తల్లిదండ్రుల ఆశయం నేరావేర్చుతాన్నారు తెలంగాణా లో చాలామంది. విద్యార్థులు సైనిక స్కూల్ లో అర్హత సాధించి దేశం కోసం సేవ చేయాలన్నారు సైనిక స్కూల్ దరఖాస్తు చివరి తేదీ జనవరి13వ తేదీ లోపు 2025 -26 సంవత్సరానికి గాను 6 వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శిగా ఎస్.రమేష్ కుమార్ నియామకం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని సాయిజ్యోతి ఉన్నత పాఠశాల పిఈటి, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడాకారుడు ఎస్ రమేష్ కుమార్ ని, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, నారాయణపేట్ జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శిగా ఎస్ .రమేష్ కుమార్ ను నియమించి, శాలువాతో ఘనంగా సన్మానించారు . రమేష్ కుమార్ చాలామంది క్రీడాకారులను రాష్ట్ర జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపినందుకు ఎల్లవేళలా క్రీడలకు సేవలు అందిస్తున్నందుకు ఆయనను షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు బి.గోపాలం తెలిపారు .జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రమేష్ కుమార్ గోపాలం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆలయాలను దర్శించుకున్న నూతన డిఎస్పి మొగులయ్య



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నూతన డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన మొగులయ్య ఆదివారం రోజు అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. అంతకుముందు వీరికి ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ, ఆలయ ఈవో పురేందర్ కుమార్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జోగులమ్మ గద్వాల జిల్లా నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మొగులయ్యకు ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం, జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. దక్షిణ కాశీగా పిలవబడే ఆలయాలలో ఉన్న తొమ్మిది నవబ్రహ్మ ఆలయాల చరిత్ర గురించి ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మొగులయ్యకు వివరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు డిఎస్పి కి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సిఐ రవిబాబు ,ఎస్.ఐ. వెంకటస్వామి, ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం



**చారకొండ మేజర్ న్యూస్ :** సీఎంఆర్ఎఫ్ సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని డిసిసి ప్రధాన కార్యదర్శి పాలాది బాలరాజు అన్నారు . మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన మణెమ్మకు రూ.60 వేలు, చిట్టికి 16,500, గెల్వయ్యకు రూ.18 వేలు, బుచ్చాలుకు రూ.28 వేలు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి సహాకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలాది బాలరాజు, నాయకులు బాధితులకు చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సీఎం సహాయనిది పేదలకు భరోసా కల్పిస్తుందనిఅన్నారు. కార్యక్రమంలో జూపల్లి రాములు యాదవ్, మంతోజు జంగయ్య, ఎండీ మహామ్మద్, ఆర్కంటి సంజీవ, నిరంజన్, బాతుక శ్రీను, కడారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోరాదు - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణం లో అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోరాదని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని భగీరథ కాలనీ లో ఆయన పర్యటించి ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారు. భగీరథ కాలనీలో నిర్మాణం చేస్తున్న సెప్టిక్ ట్యాంక్ ఔట్ లెట్ పనులను పరిశీలించారు, అనంతరం భగీరథ కాలనీ లో నిరుపయోగంగా ఉన్న పార్క్ స్థలం లో ముడా నిధులతో పార్క్ నిర్మాణం చేయాలని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాలనీలో ఉన్న వాటర్ ట్యాంక్ ను ఆయన పరిశీలించారు. నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఈ ట్యాంక్ ను నిర్వీర్యం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ ప్రశాంత్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జూరాల కాలువలో అడ్డంగా ఉన్న గోడల తొలగింపు

- చివరి ఆయక్కటు వరకు సాగు నీరు అందలి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యం లో %ణ%36 కాలువలో గోడలను తొలగిస్తున్న లష్కర్ లు మరియు రైతులు చివరి ఆయకట్టు రైతుల సమస్య పరిష్కారం దిశగా ప్రయాణం. గురువారం మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ లను సందర్శించినప్పుడు మా పొలాలకు నీరు అందడం లేదని చివరి ఆయకట్టు రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు వెంటనే స్పందించి జూరాల నీళ్ల వదలమని ఆదేశించి కాలువలో ఎలాంటి గోడలు, అడ్డంకులు కానీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు నీళ్ల వదలడం జరిగింది కానీ చివరిదాకా నీళ రావడం లేదని నిన్న రైతులు కళ్యాణ్ కుమార్ ను కలిశారు ఆయన వెంటనే స్పందించి రేపు నేనే స్వయంగా వెళ్లి కాలువల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తానని వారికి హామీ ఇచ్చారు ఇచ్చిన మాటా కోసం ఈరోజు %ణ%36 కాలువ వెంట చిన్నామారూర్ నుండి బెక్కెం వరకు ప్రయానించి అందులో ఉన్న గోడలను, కాలువలోని అడ్డంకులను తొలగించడంతో వెల్లటూర్, చిన్నమరూర్, అయ్యవారిపల్లి గ్రామ రైతులు హర్షం వ్యక్త%శీ% చేశారు ఈ కార్యక్రమం లో లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ , వెల్లటూర్ మాజీ సర్పంచ్ పల్లె మద్దిలేటి , సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, ఆకుల వెంకటేష్, రమేష్, గోవిందు, ప్రకాష్, మధు,వినోద్,కుమార్ లష్కర్ లు శ్రీను,సాయిరాం, మరియు రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత హోమియో వైద్య శిబిరం





**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామ పంచాయతీ దగ్గర తన సొంత గ్రామం అయిన కడుకుంట్ల గ్రామం పై తనకున్న అభిమానంతో శ్రీ సత్యసాయి హోమియోపతి క్లినిక్ మహబూబ్నగర్ వారు డాక్టర్ బత్తుల సాయి కృష్ణ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించి దాదాపుగా220 మందికి పైగా ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేసి సైనసైటిస్ మైగ్రేయిను, దగ్గు ,జ్వరం, జలుబు ,మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, అధిక రక్తపోటు ,కీళ్ల వ్యాధులు, ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు, మూత్ర సంబంధ వ్యాధులు, మొదలగు అనేక రకాలైన వ్యాధులకు ఉచితంగా వైద్యం చేసి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది గ్రామం పై అభిమానంతో ఉచితంగా వైద్యం చేసి మందులు ఇచ్చినందుకు డాక్టర్ బత్తుల సాయి కృష్ణ గౌడ్ గ్రామ ప్రజలు యువకులు కడుకుంట్ల గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. నాకు వీలు ఉ నప్పుడల్లా ఈ గ్రామానికి వైద్యం అందించడానికి ఎల్లవేళలా నేను ముందుంటానని డాక్టర్ గ చెప్పడంతో గ్రామ ప్రజలు అందరూ హర్షాతిరేకాలు వెలిబుచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ నవ్య సాయి శేఖర్ గౌడ్ టీచర్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ నరసింహులు ఆదేశాల మేరకు , నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డులో 10 కి.మీ రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు నిర్వహించి ,నైపుణ్యతను ప్రదర్శించిన 7 మంది బాలికలను 6 మంది బాలురను రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు.రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలబాలికలకు ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్, హెల్మెట్స్ ,క్రీడా దుస్తులు అందజేసి అభినందించారు. రాష్ట్ర స్థాయి సైకలింగ్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు ఈనెల 6 నుండి 8 వరకు హైదరాబాద్ కీసర లో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలబాలికలను డిఓఎస్ఓ వెంకటేష్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సింలు, ఆఫీస్ ఇంచార్జ్ సాయినాథ్, పీడీలు విష్ణువర్ధన్, నరేష్ ,ఈశ్వర్, రాకేష్, మీనా కుమారి, రమేష్, శ్రీలత, లావణ్య అభినందించారు.

## రైతులను మోసం చేసిన ప్రభుత్వానికి పుట్టగతులుండావు



- రైతు భరోసాలో కోత విధించడం తగదు
- 15వేల రూపాయలు, రెండు పంటలకు వేయాలి
- అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్....

నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా రైతుల ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రెండు పంటలకు 15వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు నిన్న జరిగిన మంత్రివర్గం సమావేశంలో రైతు భరోసా 15 వేలు కాకుండా 12వేలకు కుదించడం రాష్ట్ర రైతంగానికి అన్యాయం చేయడమేతప్ప మరొకటి కాదన్నారు ఇలా రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని మనుగడ సాధ్యాంకాదన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కు రైతులపై ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. కౌలు రైతుల ఊసే ఎత్తలేదు కౌలు రైతులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని అన్నారు.రైతు పండించిన10రకాలపంటలకు బోనస్ ఇస్తామనిఒక్క వరి సన్న రకం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. రైతులకు మోసం చేయడమేనని అందుకుగాను తక్షణమే రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణచెప్పాలని రైతు భరోసా 15000 అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ప్రకటించి ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రేపు మాపంటూ కాలం గడుపుతున్నాడని, ఒకానొక సందర్భంలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిపోయిందని దబాయించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు..రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలి.రైతు కూలీలకు ఎకరలోపు ఉన్న ప్రతి కుటుంబానికి12 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారురాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనిలేనియెడల తేరా రైతు సంఘాలతో కలిసి పెదవి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం జరిగే నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రతి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రమాణ స్వీకారోత్సవానికి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## చాముండేశ్వరిదేవిగా కొలువుదీరిన మైసమ్మ తల్లి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో కోరుకున్న భక్తుల కొంగుబంగారం చేసే దేవతగా ప్రసిద్ధి చెందిన శ్రీ పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలలో భాగంగా నిన్న3వ,రోజైనా ఆదివారం అమ్మవారు భక్తులకు చాముండేశ్వరి దేవి అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురాణాల ప్రకారం అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు పట్టణంలో నెలకొన్న చాముండేశ్వరి దేవి ఆలయం నెలకొనిఉన్నది,ఈఅవతారం వెనుక ఉన్న నేపథ్యం ప్రకారం పార్వతీదేవి దుష్టసంమారణార్థం చాముండేశ్వరి దేవి అవతారాన్ని దాల్చిందంటారు.అమ్మవారు ఈ రూపంలో దుష్ట సంహారిణిగా,మంగళదాయినిగా,జగన్మాతగా కొలువై భక్తుల భయాలను తొలగించే తల్లిగా దర్శనమిస్తుంది.ఈ చాముండేశ్వరి దేవి రూపంలో ఉన్న శక్తిమాతను దర్శించుకుంటే భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని.ఇంకా సకల సంపదలు,వ్యాపారాభివృద్ధి,ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.నిన్న ఆదివారం మైసమ్మవారిని చాముండేశ్వరి దేవీ రూపంలో భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు.

## ప్రేమ్ కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లెల్ల రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ సెక్రటేరియేట్ ఉద్యోగ సంఘం ఎన్నికల్లలో ప్రధాన కార్యదర్శి గా భారీ మెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్ ను ఆదివారం మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు సెక్రటేరియేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల రెడ్యా తండా కు చెందిన ప్రేమ్ రాష్ట్ర సెక్రటేరియేట్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, మునుముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు, ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లెల్ల దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్, రమణ గౌడ్, బండి శ్రీను తదితరులు ఉన్నారు.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి
### వడ్డేమాన్ గ్రామంలో తీవ్ర విషాదం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు గుంటి బంగారయ్య 38 రోజువారీగా పొలం దగ్గరకు వెళ్లి సంపు మోటర్ ఆన్ చేసే క్రమంలో మోటారు ఆన్ కాకపోవడంతో మోటారును సరి చేసేందుకు పంపులోకి వెళ్లడంతో ప్రమాదవశాత్తు కాలుజారి నీటి సంపులో పడడంతో అతనికి ఈత రాకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు యువరైతు పంపులో పడి అకాల మరణం చెందడంతో వడ్డేమాన్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి మృతుడి భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## జిల్లా కవులకు పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాలు











**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన పలువురు కవులు పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారాలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న సామాజిక వేత్తలు, జర్నలిస్టులు, మహిళా నాయకులు, కళాకారులు, కవులకు హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ మెయిన్ హాల్లో ఆదివారం పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాలమూరు ఉమ్మడి జిల్లాకు చెందిన కవుల్లో ( సాహిత్యం- కవిత్వం )బోల యాదయ్య, ( కథ సాహిత్యం )లో కెపి లక్ష్మి నరసింహ ( కవిత్వం)లో వనపట్ల సుబ్బయ్య ( ఇంద్రజాలం )లో యస్. యాదయ్య లకు నిర్వాహకులు పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారాలు అంద చేశారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, ప్రముఖ నవల రచయిత, సీనియర్ న్యాయవాది బెక్కం జనార్ధన్, టీజేఎస్ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ పాల్గొని పండుగ సాయన్న సేవా పురస్కారాలు అందుకున్న జిల్లా కవుల ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా వీరుడు పండుగ సాయన్న సమాజానికి చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. పండుగ సాయన్న జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ప్రధాన వక్తగా పాల్గొన్న జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ నవల రచయిత బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ పేదల పక్షానా నిలబడిన ప్రజావీరుడు పండుగ సాయన్న అని,ఆధిపత్య వర్గాలు ఎంత అణచాలని ప్రయత్నం చేసినా అదరకుండా బెదరకుండా అణగారిన ప్రజలకోసం పోరాడిన నిజమైన ధీరుడు పండుగ సాయన్న అన్నారు.పాలమూరు ఉమ్మడి జిల్లాకు చెందిన కవులు పండుగ సాయన్న సేవ పురస్కారం అందుకోవడం పట్ల పలువురు జిల్లా కవులు, కళాకారులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు కొల్లూరులో పులే,అంబేద్కర్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం!
### - ప్రారంభానికి ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి, మాజీమంత్రి లక్ష్మారెడ్డి హాజరు



**నవాబు పెట్టు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గ్రామములో పూలే అంబేద్కర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో సీజన్ 4 వాలీబాల్ ఓపెన్ టు ఆల్,రూరల్ విభాగంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పూలే అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు విస్లావత్ చందర్ నాయక్,ఎస్.రమేష్ మహమ్మద్ ఖాజామైనోద్దీన్,కృష్ణగౌడ్ లు తెలిపారు.ఈనెల6,7తేదీలలో రెండు రోజులపాటు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఓపెన్ టు ఆల్ మొదటి విజేతలకు 30వేల రూపాయలు యస్.రమేష్ లంబ వెంకటయ్య,ద్వితీయ విజేతలకు15వేల రూపాయలు ఆగిర్యాల బాల్ రెడ్డి,ప్రతాప్ లు,తృతీయ విజేతలకు10వేల రూపాయలు మాజీ సర్పంచ్ మంచికంటి సౌజన్య రఘు విజేతలకు అందివనున్నారు.రూరల్ విభాగంలో మొదటి విజేతకు 10వేల రూపాయలు,ద్వితీయ విజేతకు5 వేల రూపాయలు పూలే అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు.షిల్డ్,మెమొంటో బహుకరణ మాజీ సర్పంచ్ గుండు లక్ష్మీనరసింహారాజు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.క్రీడాకారులు ఒక గంట ముందు గ్రౌండ్ లో ఉండాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం,క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందించడం కోసం టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ మంత్రివర్యులు చర్లకోల లక్ష్మారెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు మండల అధికారులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.క్రీడాకారులకు శ్రీ లక్ష్మీ నివాస ఇండస్ట్రీస్ యజమానులు కొల్లూరు మధు కుమార్ రవికుమార్ లు భోజన వసతి కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ టోర్నమెంట్ కొల్లూరు గ్రామంలో ఉన్న ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధుల,యువకుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ జంగయ్య,ఎదిరా జగన్,నిరంజన్,రమేష్ గౌడ్,సున్నాల కృష్ణయ్య,గౌరయ్య,ఎల్.ఎన్.స్వామి,అవుసుల రాజు,లంబ కొమురయ్య,కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

## మోసానికి మరో పేరు కాంగ్రెస్



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలంటూ ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేస్తామని మరోసారి ప్రజలను నిండా ముంచి మోసం చేసిందని మండలంలోని కున్సి గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు భీమ్ ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతు భరోసా ( రైతు బంధు) కు ఎకరాకు రూ. 7 వేల ఐదు వందల చోప్పున సంవత్సరానికి రూ. 15 వేలు ఇస్తామని చేపి ఇప్పుడు అధికారం చెతపట్టి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగలేదని చేప్తూ రైతు భరోసా సంవత్సరానికి రూ. 12 వేలంటూ కుదించి శనివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన సీఎం ప్రెస్ మీట్ మోసానికి మరో నిదర్శనమన్నారు. రైతుల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, పూటకో మాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను రాజును చేసిన ఘనత కెసిఆర్ దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం రైతులపై ప్రేమ,రైతుల విలువ తెలిసిన, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సంపూర్ణంగా అమలు చేసి రైతు పెట్టుబడి సాయంగా ఎకర చోప్పున రూ. 15 వేలు రైతు భరోసా రైతు ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు.

## శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**అమరచింత, మేజర్ న్యూస్:** అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం ఆదివారం అమరచింత నుంచి శబరి యాత్రకు బయలుదేరారు. అంతకుముందు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ఆదరణ ధరించిన స్వాములకు గురుస్వాములు మాకం నరసింహులు ఆధ్వర్యంలో ఇరుముడి కట్టి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమల యాత్రకు బయలుదేరే నర్సింలు గౌడ్ గురు స్వామి తోకలి రమేష్ తదితర మాలాదారులకు మకాం నరసింహ గురు స్వామి శబరి కి బయలుదేరే నర్సింలు గౌడ్ గురు స్వామి ఇరుముడులు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు అయ్యప్ప స్వామి శరణు ఘోషతో ఊరేగింపు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా బ్యాండ్ భాజాబతంత్రీలతో కొత్త బస్టాండ్ వరకు కుటుంబ సభ్యులతో సాగనంపారు.అక్కడి నుంచి ఆర్టీసీ టూరిస్ట్ బస్సులో శబరి యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మాకం నరసింహులు, మేడం కృష్ణయ్య, కమలాకర్ గౌడ్, క్యామ భాస్కర్, అంజి గౌడ్ రవికాంత్, చిలువరి నాగరాజు, జాల్గి వెంకటేష్, క్యామ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి తమ్ముడు చామకూర గోపాల్ రెడ్డి A7

**• రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీఎంఆర్ కళాశాల విషయంలో ఇద్దరు అరెస్ట్ • విద్యార్థినిలు స్నానం చేస్తుండగా చూసేందుకు ప్రయత్నించాం • పోలీస్ విచారణలో నిజాన్ని ఒప్పుకున్న నిందితులు • పోక్సో చట్టంలోని పలు సెక్షల కింద ఏడుగురిపై కేసు నమోదు • A1నందకిషోర్, A2 గోవింద్ కుమార్, A3 కేవి ధనలక్ష్మి, A4 అల్లం ప్రీతి రెడ్డి, A5 వరాహబట్ల అనంత్ రెడ్డి, A6 మదిరెడ్డి జంగారెడ్డి, A7 చామకూర గోపాల్ రెడ్డి**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 5) : గత గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ విద్యను అభ్యసించిన అనంతరం వారు ఉంటున్న హాస్టల్ గదిలోని బాత్రూంలో స్నానాలు చేస్తుండగా చూసేందుకు ప్రయత్నించామని బీహార్ రాష్ట్రానికి చెందిన నందకిషోర్, గోవింద్ కుమార్ లు పోలీసుల విచారణలో ఒప్పుకోవడంతో వారిద్దరిపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మేడ్చల్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలు బాత్రూంలో ఉండగా వీడియో రికార్డ్ చేశారని వచ్చిన ఆరోపణలతో సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం ఆ కళాశాల విద్యార్థినిలు, విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకుల ఆందోళనలతో దద్దరిల్లింది. అయితే ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పోలీసులు సీరియస్ గా విచారణ జరిపి పైన తెలిపిన ఏడుగురి వ్యక్తులపై ఫోక్స్ చట్టం కింద పలు కేసులను నమోదు చేశారు. బీహార్ కు చెందిన నందకిషోర్, గోవింద్ కుమార్, హాస్టల్ వార్డెన్ కే.వి ధనలక్ష్మి, అల్లం ప్రీతి రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వరాహబట్ల అనంతనారాయణ, కళాశాల డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి, కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు. కళాశాల విద్యార్థినిలు తమ హాస్టల్ లోని బాత్రూంలో స్నానాలు చేస్తుండగా బీహార్ రాష్ట్రానికి చెందిన నందకుమార్ (20) గోవింద్ కుమార్ (20)లను A1, A2గా చేర్చగా, హాస్టల్ వార్డెన్లు కె.వి ధనలక్ష్మి, అల్లం ప్రీతి రెడ్డిలకు విద్యార్థినిలు సంఘటన వివరాలు తెలిపినప్పటికీ నిర్లక్ష్యంగా వహించినందుకు, కళాశాల ప్రిన్సిపల్ వరహాభట్ల అనంతరెడ్డి, డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి, కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డిలు సంఘటన వివరాలను బహిర్గతం చేయొద్దు అంటూ హాస్టల్ వార్డెన్ల పై ఒత్తిడి తెచ్చినందుకు వారిపై కేసు నమోదు చేశామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నంద్యాల కోటిరెడ్డి పేర్కొన్నారు.




# స్పీకర్ ప్రసాద్ కుమార్, బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్యలను కలిసిన యాలాల బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి



స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలిసిన దృశ్యం


యాలాల మేజర్ న్యూస్ (జనవరి 05)ః హైదరాబాద్‌లో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లను యాలాల బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ... బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, నిరంతరం కృషి చేసిన వ్యక్తి రాజ్యసభకు ఎన్నికైన తరువాత మొదటిసారి కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గాజుల మన్నన్, అక్కంపల్లి నగేష్ ,రాజు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బీసీ సంఘం నేత ఆర్. కృష్ణయ్య ను కలిసిన దృశ్యం

# బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలుస్తున్న సూర్య దినపత్రిక

**– కడ్తాల్ మండల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు**



క్యాలెండర్‌ను అందుకుంటున్న బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు



సూర్యదినపత్రిక రిపోర్టర్‌ను అభినందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 05): నిజాలను నిర్భయంగా వెలుగెత్తుతూ బడుగు, బలహీనవర్గాల పక్షానా నిలుస్తున్నది సూర్య దినపత్రిక అని కడ్తాల్ మండల తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు అన్నారు. చీకటి కోణాలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిలా పనిచేస్తున్న సూర్య ప్రజల ఆధరాభిమానాలు చురగొంటున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్‌లు వేరు వేరుగా సూర్య కడ్తాల్ మండల పాత్రికేయులు పాత్లావత్ లక్ష్మణ్ చేతులమీదుగా అందుకొని మాట్లాడుతూ పేదల పక్షపాతిగా నిలుస్తున్న సూర్య దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికారం దిశగా బీసీలు ఐక్యతతో ఉద్యమించాలి



వేధికపై అభివాదం చేస్తున్న అతిధులు, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 05) : బీసీలు రాజ్యాధికారం దిశగా ఐక్యతతో ఉధ్యమించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎంఎల్‌సీ తీన్మార్ మల్లన్న, తెలంగాణ మాజీ స్పీకర్ మధుసుధన్ చారీ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహ్మలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల జేకే కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ.చిరంజీవులు అధ్యక్షతన పంచాయితీ ఎన్నికలలో బీసీల పాత్రపై అవగాహణ సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలు ఓటర్లుగా మాత్రమే మిగిలిపోతున్నామని, ఇక నుండి ఐక్యతగా రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని సూచించారు. సంఘుసంస్కర్తలైన జ్యోతిరావుబాయి పూలే, సావిత్రిబాయి పూలేలకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఎంతైన ఉందని, గ్రామాలలో వారి విగ్రహాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుల ఉమా, మాజీ ఐఏఎస్ ప్రభాకర్‌చారీ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అకాడమీలో ఏవీఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాపు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : మురికి వాడలలో పేద విద్యార్థుల కోసం అక్షయ విద్యా ఫౌండేషన్ కృషి చేయడం అభినందించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర పో లీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బీస్ట్ అన్నారు. ఆదివారం ఏవీఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అభిలాస్ట్ బిస్ట్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ కంపెనీ ఎగ్జిక్యూటివ్, టిన్యాబ్ ఎస్పీ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.




# మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 05)ః మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 698 బై 2024 యొక్క సామూహిక ఎన్నికలు నిర్వహించగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఆనంద్‌రావు, ఉపాధ్యక్షులుగా నరహరిశాస్త్రి, హరినాథ్‌రెడ్డి, కర్యదర్శిగా శ్రీనివాస్‌రావు, వర్కింగ్ ప్రసిడెంట్ సీతరామరాజు, కోశాధికారిగా దేవేందర్‌రెడ్డి, ఉప కార్యదర్శులుగా రమేష్, దుర్గారావు, ఆర్గనైజింగ్ కార్యద ర్శులుగా కొండడ రామిరెడ్డి, రాజ్‌కుమార్ మరియు కార్యవర్గ సభ్యులుగా నవీన్‌కుమార్, శ్రీనివాస్‌రావు, సంపత్, అప్పలరాజు, సయ్యద్ ఆశిం అహ్మద్‌లు ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జరిపిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి తరువాత బాల్ బ్యాట్మింటన్ టొర్మమెంట్ అందరి సహకారంతో జరపడానికి నిర్ణయించడం జరిగిందని అన్నారు.

# 5 మంది పేకాట రాయులు అరెస్ట్

**• రూ.29070 నగదు, మూడు మొబైల్స్, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం • ఎస్ఐ అరుణ్ కుమార్**



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్ట్ చేసిన సంఘటన మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. నవాబుపేట ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... విశ్వసనీయ సమాచారం మేరకు ఏక్ మామిడి గ్రామ పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో రావడంతో దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదు మంది అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.29070 నగదు, 3 సెల్ ఫోన్స్,5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రైతుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

● ఈ నెల 26నుండి రైతుల ఖాతా ల్లోకి రైతు భరోసా నిధులు జామ ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వారి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు, ప్రతి రైతు ఖాతా లొ ఈ నిధులు జమ కానున్నట్లు ఆయన చెప్పారు. తాండూరు పట్టణ సమీపంలోనీ హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ఆదివారం నాడు నియోజకవర్గం లోని వివిధ మండలాల కు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ పండు చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా నిధులతో పాటు తెల్ల రేషన్ కార్డులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి రైతుకు ఏడాదికి పన్నెండు వేల రూపాయలు జమ చేయనున్నట్లు తెలిపారు. పది ఏళ్ల నుండి గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలెదు అని ఇప్పుడు తామ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది అని పేర్కొన్నారు. గత పాలకులు రాష్టాన్ని అదో గతి పాలు చేశారు. అని ఎమ్మెల్యే మండి పడ్డారు ఆర్థిక పరిస్థితి దివాళా తీసిన సీఎం రేవంత్ రెడ్డి అన్నీ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. తమ ప్రభుత్వం లొ ప్రతి ఒక్కరికి భరోసా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, యాలాల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, కోట్ పల్లీ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ నారాయణ రెడ్డి, నేతలు దార సింగ్, నర్సి రెడ్డి, మల్లేశం, గోపాల్, చంద్ర శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# కోర్టు ఆదేశాల మేరకే సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్

అధ్యక్షుడిగా బాధ్యతలు కొనసాగిస్తాం - బెజ్జంకి హరిప్రసాద్ రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు.


ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 05) : కోర్టు ఆదేశాల మేరకు సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తను తన ప్యానల్‌లో గెలుపొందిన సభ్యులం కార్యాలయానికి వచ్చి బాధ్యతలు చేపట్టడం జరిగిందని బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ కార్యలయంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 22న టౌన్ షిప్ అసోసియేషన్ ఎన్నికలలో తను అధ్యక్షుడిగా గెలుపోందినట్లుగా ముగ్గిరితో కూడిన ఎన్నికల కమటీ అధికారులు ప్రకటించి, సిర్టఫికేట్లు ప్రధానం చేసినప్పటికి ఎన్నికల కమిటీలో ఇద్దరు సభ్యులు ఏకపక్షంగా ఓటమి చెందిన భరత్ కుమార్‌కు అనుకూలంగా వ్యవహరించి డిసెంబర్ 29న చెల్లని ఓట్లను చెల్లుబాటు చేసి సదర్ భరత్ కుమార్ గెలుపోందినట్లు ప్రకటించడంపై కోర్టుకు వెళ్ళగా కోర్టు స్టే ఇచ్చిందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తన గెలుపుకు సహకరించిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, దాసరి శంకర్, ఇతర పెద్దలందరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం సభ్యులు, టౌన్ షిప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు

# ఆసక్తి కలిగిన జట్లు ఎంట్రీ చేసుకోవాలి

● శ్రీ పాంబండ ్రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి

కుల్కచర్ల, మేజర్ న్యూస్( జనవరి 05): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ దరఖాస్తుల ఆహ్వానం ఆహ్వానిస్తున్నామని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీపాంబండ దేవాలయంమాజీ చైర్మన్ జనుపలశుక్లవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి స్మార్థక వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్ల, మహబూబ్‌నగర్ జిల్లా చెందిన క్రీడాకారులు వాలీబాల్ టోర్నమెంట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన



కోరారు. జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొనే జట్లు ఈనెల13వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలని మొదటి బహుమతిగా రూ.25000 రెండో బహుమతిగా రూ.15000 మూడో బహుమతిగా రూ.7500 నాలుగో బహుమతి రూ.5000 నిర్వహించామని ఆయన తెలిపారు. ఎంట్రీపీ రూ:300 చెల్లించి వేలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాల కోసం 8106916515, 9381557413, 9490728512, 7674839891 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

# తెలంగాణకే తలమాణికం పీర్జాదిగూడ కార్పొరేషన్

● అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం
● మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



22వ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణకే తలమాణికంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మారిందని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ సగరపాలక సంస్థ పలు డివిజన్ల 11.12.13.22 వార్డలో రూ. 3కోట్ల 10 లక్షల నిధులతో డ్రైవేజీ.సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఆదివారం మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి.డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్.స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ పలు అభివృద్ధి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు. డి. ఈ సాయినాథ్ గౌడ్. పలు డివిజన్ల స్థానిక కార్పొరేటర్లు. కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, మహిళ నాయకు రాలు, డివిజన్ల సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు. యూత్ సభ్యులు, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాకు ఆమోద ముద్ర హర్షనీయం

● యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు



కొడంగల్, జనవరి 5 (మేజర్ న్యూస్): భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిర మ్మ ఆత్మీయ భరోసాతో రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షనీయమని యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయంలో నిర్వహించిన కెబినెట్ సమావేశంలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీతో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖల్లో 588 కారుణ్య నిమామకాలకు కెబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు.

## సీఆర్పీఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా

# తాళ్ళపల్లి రమేష్ గుప్తా నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05): వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి (సీఆర్పీఎఫ్ఐ) ప్రత్యేక కార్యవర్గ కమిటీ సూచనల మేరకు తాళ్లపల్లి రమేష్ గుప్తా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఆర్పీఎఫ్ఐ అధ్యక్షులు రవికుమార్ ఆదివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ జహెదా బేగం, ప్రధాన కార్యదర్శి జాంలాల్ నాయక్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కార్యక్రమ నిర్వాహక కార్యదర్శి గోపినాయక్, కార్యదర్శి నర్సింహ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ఐ చట్టం (Regd. No. 87 of BKIV19) ప్రకారం, వినియోగదారుల హక్కుల రక్షణలో తాళ్లపల్లి రమేష్ గుప్తా కీలక పాత్ర పోషించనున్నారు. అంతేకాక, సభ్యత్వ సంఖ్య టీఎస్-24-25 కేటాయించబడింది. వినియోగదారు ల సమస్యల పరిష్కారానికి తన సేవలను అందించాలని ఆయనకు బాధ్యతలు అప్పగించారు.వినియోగదారుల హక్కుల కోసం సీఆర్పీఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుంటుంది, అని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజయ్ హోమ్స్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..

● మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి



నీటి సంపును పరిశీలిస్తున్న మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 05): శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామం లోని ప్రజయ్ హోమ్స్ కాలనీలో మంచినీటి సరఫరా సమస్యతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి వెంటనే స్పందించారు. ఆదివారం గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ తో కలిసి కాలనీ పర్యటన చేసి సమస్యల్ని దగ్గరగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచినీటి సమస్య త్వరగా పరిష్కారానికి తన సొంత డబ్బులతో మోటార్ కొనుగోలు చేసి అందజేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇతర సమస్యలు ఉంటే కూడా వాటిని నా దృష్టికి తీసుకురావాలని, నా సొంత డబ్బులతో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాను, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుంకి బిక్షపతి, వీరయ్య గౌడ్, తుంకి రమేష్, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# సగరులందరూ ఐక్యతగా ఉండాలి.

## సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సగరులందరూ ఐక్యతగా ఉండాలని సగర సంఘం జిల్లా అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో సగర సంఘం భవనం పున: ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘటితంతోనే ఏదైనా సాధించుకోవచ్చని సగరులందరూ ఏకతాటిపై ఉండాలని పిలుపునిచ్చారు, అన్ని రంగాల్లో సగరులు వెనుకబడిపోయారని గుర్తు చేశారు, మన జనాభా దమాషా ప్రకారం రాజకీయాల్లో మన సత్తా ఏంటో చూపాలని ఆయన పేర్కొన్నారు, మనల్ని గుర్తించే పార్టీకి మనం అండగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సగర సంఘ నాయకులు వివేకానంద, వావిలాల భీమయ్య, పడకండ రాజు, దుర్గయ్య, నార్ల కంటి దాసు, తిరుపతయ్య, యాదయ్య, వావిలాల సురేష్, రొట్టె రాజు, వావిలాల రాకేష్, కల్లెపల్లి జంగయ్య, వావిలాల యాదగిరి, బూర్గుల భరత్, శంకర్, మురళీ, అర్జున్, నరేష్, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# డప్పు కళాకారుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట జాతీయ కమిటీ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ డప్పు స్వామి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు – వెయ్యి గొంతులు ప్రదర్శన కార్యక్రమంలో బాగంగా ఏబిసిడి వర్గీకరణ కోసం మండల పరిధిలోని లింగసాయిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కలిగిళ్ల దశరథం మండల అధ్యక్షులు శివ , జిల్లా ఉపాధ్యక్షులు, కే శ్రావణ్ కుమార్, బైండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుల గూట విజయ్ సమక్షంలో లింగసాయంపల్లి గ్రామ కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు లక్ష్మన్న మన్నెం అధ్యక్షులు సూర్యపాక శేఖర్ ఉపాధ్యక్షులు బి రమేష్ ప్రధాన కార్యదర్శిగా డి రాములు కోశాధికారిగా బి పరశురాములు సహాయ కార్యదర్శులుగా బి కృష్ణ బి నరేందర్ ప్రచార కార్యదర్శిగా డి మన్యం కార్యవర్గ సభ్యులుగా అద్దాల కొండయ్య అర్జున్ మహేష్ మసన్నులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వికాస తరంగిణి సమావేశానికి హాజరైన శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వట్టెం అడ్డగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉమ్మడి జిల్లా వికాస తరంగిణి సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి పాల్గొని మాట్లాడారు ధనుర్మాస ప్రాముఖ్యత గురించి ఆలయ సభ్యులకు వివరించారు ఆలయ సిబ్బంది ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి సభ్యులు గుబ్బ సత్యనారాయణ హెూమ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా గ్రంథాలయ చైర్మన్గా గంగాపురం రాజేందర్ ప్రమాణస్వీకారం.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నేడు సోమవారం నాగర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా అచ్చంపేట కు చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ నేత గంగాపురం రాజేందర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు నూతన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహెూత్సవ కార్యక్రమానికి రాష్ట ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రివర్యులు. జూపల్లి కృష్ణారావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ,శాలువా కప్పి, గ్రంథాలయ చైర్మన్ మహెూత్సవ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు.

# రైతు పండించిన ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలి.

- ఈనెల 8 నుండి ప్రతిరోజు మార్కెట్ యార్డ్ ఓపెన్.
- మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతు పండించిన ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు అన్నారు. ఆదివారం మార్కెట్ యార్డులోని వేరుశనగ ను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అధిక ధర రావాలంటే తమ పంటను తేమశాతం లేకుండా ఆరబెట్టుకుని మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని పేర్కొన్నారు, దళారుల చేత మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే విక్రయించాలని రైతులకు సూచించారు, తూకాలలో ఎలాంటి పొరపాటు లేకుండా చూసుకోవాలని కమిషన్ ఏజెంట్లకు సూచనలు చేశారు, రైతులకు సాదా చిట్టీలు ఇవ్వరాదని తక్ పట్టీలు ఇవ్వాలని తెలిపారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు, త్వరలోనే మధ్యాహ్న భోజనాన్ని కూడా రైతులకు అందిస్తామని వైస్ చైర్మన్ పండిత్ రావు తెలిపారు, ఈనెల 8 నుండి ప్రతి రోజు మార్కెట్ యార్డ్ ఓపెన్ ఉంటుందని రైతులు తమ ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు, ఆయన వెంట మార్కెట్ సూపర్వైజర్ శ్రీధర్, కమిషన్ ఏజెంట్లు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి
- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు జనవరి 31 వరకు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన - కౌన్సిలర్ యు మహేష్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలంలో చిన్న జట్రం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను చిన్న జట్రం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ %డ% అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు యు మహేష్ వచ్చి ప్రారంభించారు వారు మాట్లాడుతూ మెరుగైన శారీరక మరియు మానసిక ఆరోగ్యం నుండి లాభదాయకమైన వృత్తిని సంపాదించే అవకాశం వరకు క్రీడలు ఆడడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి, శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు క్రీడలు ఆడటం వలన మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది క్రీడలు మరియు ఆటల యొక్క ఉత్తమ ప్రయోజనాల్లో ఇది ఒకటి.... ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నగేష్ తిమ్మయ్య రాజు నరేందర్ చంటి అశోక్ అరుణ్ భారత్ వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తీర్చడంలో

## జిల్లా జాయింట్ కలెక్టర్కు అభినందనీయం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అడిషనల్ జిల్లా కలెక్టర్ లక్ష్మీనారాయణకు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకు వెళుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర టెలికం అడ్వైజర్ సలహా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ శనివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ను కలిసి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న మంచి పాలనను గద్వాల జిల్లా కలెక్టర్ బి ఏం సంతోష్ మరియు జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన సేవలను అందిస్తున్నారని ఇలాగే కొనసాగితే జిల్లాలో ఉన్న ప్రజల సమస్యలను తీరుస్తుండడం చాలా అభినందనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ,వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, దేవలయ కమిటీ డైరెక్టర్ జగదీష్ ,కొంకల పార్టీ సీనియర్ నాయకులు యోగి రెడ్డి ,తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757